### కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలే..

ధర్మపురం : కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలే మొదలైతయ్. ఇప్పుడున్న సౌలత్ ఉండదు.. ఎందుకంటే కాంగ్రెస్ హయాంలో కరెంట్‌తో చాలా తిప్పల య్యేది. కాంగ్రెసోళ్లు ఒక్కరూ ఒక్కో విధంగా మాట్లాతున్నరు. ఒక్కరేమో మూడు గంటల కరెంట్ చాలంటరు.. కర్ణాటకలో మూడు గంటలు రైతులకు ఇస్తున్నం ఇక్కడ అలాగే ఇస్తే సరిపోతుందని మాట్లాడతరు. అస్సలు కరెంట్ తెలంగాణ సర్కారు ఇస్తుంటే మళ్లీ కాంగ్రెసోళ్లు కరెంట్‌పై ఎందుకు మాట్లాడుతున్నరు. వచ్చే కరెంట్ వస్తుంది. వాళ్లు అధికారంలోనికి వస్తే ఈ వచ్చే కరెంట్‌ను మార్చుతామని అంటే ఆ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలకు పొంతన లేదు. ఎవ్వరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నరు. ఇప్పుడు సీఎం కేసీఆర్ రైతులకు సరిపోను కరెంటు ఇస్తుంది. ఇలానే కరెంటు ఇవ్వాలె. రైతుగా నేను బీజేపీకి ఓటేస్తా.. మళ్లీ కేసీఆరే సీఎం కవాలె.



**-మునిగాల గణేశ్, రైతు ధర్మపురం**

### ధరణితో భూముల రిజిస్ట్రేషన్లు సులభం



ధరణి ఉంటే అసలు ఎం నష్టం.. దీనిని ఎందుకు తీసేయాలి.. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే దీనిని తీసేసి భూమాత పోర్టల్‌ను తెస్తామని చెబుతున్నరు. ఇది ఉంటే వారికి ఎందుగు దల, గతంలో భూములు పట్టా కవాలంటే ఎంతో ఇబ్బంది ఉండేది. కేసీఆర్ వచ్చిన తర్వాత ఎన్నో ఎడ్ల నుంచి తెలంగాణలో చాలా మంది రైతులకు పట్టాదారు పాస్ బుక్కులు లేక నానా అవస్థలు పడేది. అలాంటిది.. కేసీఆర్ రైతులు కొన్నంట్లు తెల్లపేపరు ఉంటే చాలు అనే తరహాలో సాదాబైనామా పేర రైతులందరికీ తెలంగాణ పట్టాదారు పాస్ బుక్కులు ఇచ్చింద్రు. దీనిని కాంగ్రెసోళ్లు వస్తే తీసేస్తామని చెప్పడం మంచిది కాదు.. దీనిని తీసేడంతో గ్రామాల్లో మళ్లీ భూముల లొల్లీలు తయారవుతాయ్. ఒకరికి ఒకరుగా తన్నుకుంటరు. దీనినే ఉండనియ్యాలె.. దరణిని తీసేయద్దు. దీనితో నష్టం ఏమి లేదు.. గిట్ల కాంగ్రెసోళ్లు కరెంట్ తీసేయాలని అంటే నడ్వద్.

**-కంటెం కుమారస్వామి, రైతు గ్రామం నారాయణగిరి**





మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కుక్కల కొట్లాటే..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి
- తాటికాయల గ్రామంలో ఎన్నికల ప్రచారం

ధర్మసాగర్, నవంబర్ 27 : కాంగ్రెస్‌కు ఓటేస్తే కుక్కల కొట్లాటే జరుగుతుందని, ఆ పార్టీలో సీఎం అభ్యర్థులుగా 12 మంది పోటీల్లో ఉన్నారని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామస్తులు, డప్పు కళాకారులు భారీగా తరలివచ్చి కడియం శ్రీహరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ మరొక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి వచ్చే ఐదేళ్లు నాతో పని చేయించుకోవాలని కోరారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే కుక్కల కొట్లాటే జరుగుతుందని విమర్శించారు. సూమారు 12 మంది అభ్యర్థులు సీఎం కుర్చీ కోసం పోటీ పడుతున్నారని విమర్శించారు. నీతి నిజాయితీగా పని చేసే మీ కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. తాటికాయల గ్రామాన్ని దత్త తీసుకొని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునిగెలా రాజు ముదిరాజ్, జడ్పీటీసీ పిట్టల శ్రీలత, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ తాటికాయల రమేశ్, ఎంపీటీసీ సోమక్క, గ్రామ అధ్యక్షుడు ఎర్ర అశోక్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారానికి హాజరైన జనం

## అభివృద్ధి చేసే అభ్యర్థికి ఓటెయ్యాలి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 27 : ఐదేళ్లకోసారి మాత్రమే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నుకునే అవకాశాన్ని ఎవరూ దుర్వినియోగం చేసుకోకూడదని, ఎన్నికల్లో ఏ అభ్యర్థి ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తారో ఆభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు సూచించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో ఓటును సద్విని యోగం చేసుకునేలా ఇంటింటా కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల బరిలో నిలిచిన వ్యక్తి ఏ పార్టీ అని కాకుండా ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి చేశారు. అభ్యర్థి వ్యక్తిత్వం, పనితనం చూసి ఓటు వేయాలని, పార్టీని, జెండాను చూసి ఓటు వేయకూడదని, ఎలాంటి ప్రలోబాలకు లొంగొద్దని ఓటర్లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక కార్యదర్శి టీ హరికృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ దిలీప్, ఉపాధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాస్, పద్మజ, కార్యదర్శి హనుమాన్ ప్రసాద్, ఉయ్యాల నరేందర్, కల్పన తదితరులు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్ : కూనూరులో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న కడియం కావ్య



లింగాలఘనపురం : జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డిని కలిసి మద్దతు తెలుపుతున్న చేనేత కార్మికులు

# బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం..

- ప్రచారంలో పాల్గొన్న కడియం ఫౌండేషన్ చైర్మన్ కావ్య, బీఆర్ఎస్ శ్రేణులు
- కారు గుర్తుకే ఓటు వేస్తామని అన్ని వర్గాల ప్రజల హామీ

జఫర్‌గఢ్, నవంబర్ 27 : బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది. మండలంలోని కూనూరులో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య, కుటుంబ సభ్యులు హాజరు కాగా, బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, ఉచిత నాణ్యమైన కరెంట్, ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్, బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం, తదితర పథకాలపై అవగాహన కలిగించారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటెయ్యాలని కావ్య కోరారు. ఈ సందర్భంగా కూనూరులోని ప్రధాన వీధుల్లో ఇంటింటా ప్రచారం చేస్తూ, కిరాణ దుకాణాలు, హోటళ్లు, కూరగాయల షాపుల వద్ద కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఇంటింటా ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు కడియం శ్రీహరి కారు గుర్తుకే ఓటు వేస్తామని, సీఎం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు హామీలు ఇచ్చారు. బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారానికి మహిళలు, యువకులు, ఓటర్లు అధిక సంఖ్యలో హాజరు కావడంతో విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో కడియం రెండో కూతురు రమ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బానోత్ రాజేశ్‌నాయక్, సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ గడ్డం లతా, ధనుంజయ్, నాయకులు కృష్ణమూర్తి, లచ్చమ్మ, చందర్‌గౌడ్, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.





చిల్పూరు : చిన్నపెండ్యాలలో ప్రచారం చేస్తున్న మండలాధ్యక్షుడు రమేశ్‌నాయక్, బీఆర్ఎస్ శ్రేణులు

### కడియంకు భారీ మెజారిటీ ఖాయం

లింగాలఘనపురం : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన బీఆర్ఎస్‌కు మండలంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన బైక్ ర్యాలీల్లో, ఈవీఎంల అవగాహన సదస్సుల్లో, ఇంటింటా నిర్వహించిన ప్రచారాల్లో పాల్గొన్నారు. నెల్లుట్ల బీఆర్ఎస్ కార్యాలయంలో నెల్లుట్ల చేనేత కార్మికులు జడ్పీటీసీని కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఏదో ఓ రూపంలో ప్రతి ఇంటికీ చేరాయన్నారు. ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ జెండా నాటుకుపోయిందన్నారు. ఎ వరెన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ సీఎం కవాడం కాయమన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలవడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడిపెల్లి శ్రీనివాస్, గాడిపెల్లి రామలింగం, ఎనగందుల శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ, ఎనగందుల బాలస్వామి, సూర్యనారాయణ, దుస్స యాదగిరి, కుమారస్వామి, ఆంజనేయులు, వెంకటేశ్, భాను పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాలలో కారు గుర్తుకు ఓటెయ్యాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, మండల రైతుబంధు కో ఆర్డినేటర్ జనగామ యాదగిరి ఇంటింటా ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బ్యాలెట్ పేపర్, ఈవీఎం నమూనాతో గడప గడపకూ తిరుగుతూ ఓటర్లకు కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం కావాలని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరిని మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ ఉమాసమ్మయ్య, గ్రామ అధ్యక్షుడు హరిబాబు, బీఆర్ఎస్ నాయకులు గడ్డమీది వెంకటాస్వామి, తాళ్లపల్లి సమ్మయ్య, గజ్జేల దామోదర్, రవీందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, సుదర్శన్, సంపత్‌రెడ్డి, రాజు, శివకుమార్, ఎల్లయ్య, శ్రీనివాస్, రాజిరెడ్డి, సుగ్రీవాచారి, రాములు, రవి, నాగభూషణ్, కుమారస్వామి, పరమేశ్వర్ పాల్గొన్నారు.

### కడియం భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

రఘునాథపల్లి, నవంబర్ 27 : మూడోసారి సీఎం కేసీఆర్ కావాలని, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి భారీ మెజార్టీతో విజయం సాధించాలని వేడకుంటూ సోమవారం జడ్పీటీసీ అజయ్ ప్రత్యేక పూజలు చేశారు. అటు రాష్ట్రంలో కేసీఆర్‌కు 80 సీట్లకు పైగా రావాలని, ఇటు ఘన్‌పూర్‌లో కడియంకు భారీ మెజార్టీ రా వాలని ఆయన స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్తీక మాసంలో వెలిగించే దీపాలు సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



పూజలు చేస్తున్న జడ్పీటీసీ బొల్లం అజయ్